Nov 10, 2012

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

# విలాసవంత భవనాలు నిర్మిస్తాం

బెంగళూరు, నవంబరు 9 (న్యూస్‌టుడే): రియల్ ఎస్టేట్ రంగంలో రూ.650 కోట్లను పెట్టుబడి పెట్టనున్నట్లు ఇజ్జీ గ్రూపు ప్రకటించింది. హాలీవుడ్ నటులకు ఇళ్లను డిజైన్ చేసి ఇచ్చే ప్రముఖ ఆర్కిటెక్ట్ టోనీ అషాయ్ రూపొందించిన నమూనాలతో బెంగళూరులో రూ.150 కోట్ల విలువైన విలాసవంత భవనానలు నిర్మించనున్నట్లు సంస్థ ఛైర్మన్ షబీర్ సైఫుద్దీన్ ఇజ్జీ వెల్లడించారు. శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. రానున్న రెండేళ్లలో దశల వారీగా ఆయా నగరాల్లో పెట్టుబడుల్ని పెడతామని వివరించారు. సమావేశంలో ఆర్కిటెక్ట్ టోనీ అషాయ్, సంస్థ ప్రతినిధులు హెచ్.ఎస్.తమీజ్ తదితరులు పాల్గొన్నారు.

EZZY GROUP